# Andhra Jyothi pg-7 (30-07-2016)



సమావేశంలో మాట్లాడుతున్న జ్యూరీ ఛైర్‌పర్సన్ రేచల్ చటర్జీ

## బాలల సమస్యల పరిష్కార నేపథ్యంలో యునిసెఫ్ మీడియా అవార్డ్స్ - 2016

- మొదటి సారిగా వార్తా పత్రికల ఆర్టికల్స్‌కు అవార్డులు
- ఆగస్టు 1 నుంచి ఛానెళ్లలో బాలల అంశాల పరిశీలన
- 2016 నవంబర్ 1వరకు నామినేషన్లకు చివరి అవకాశం
- వివరాలు వెల్లడించిన యునిసెఫ్ హెడ్ రుత్‌లియానో
- బాలల హక్కులపై అవగాహన పెరగాలి
  : మాజీ ఐఏఎస్ అధికారి రేచల్ చటర్జీ

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : బాలల సమస్యల పరిష్కార నేపథ్యంగా వారి హక్కుల కోసం పాటుపడుతున్న మీడియాకు ప్రతి ఏడాది ప్రకటించే ప్రతిష్ఠాత్మక యూనిసెఫ్ మీడియా అవార్డ్స్-2016 ప్రక్రియ ఆగస్టు 1నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల యూనిసెఫ్ హెడ్ రుత్ లియానో ప్రకటించారు. శుక్రవారం [illegible] హోటల్‌లో యూనిసెఫ్ మీడియా అవార్డ్స్-2016కు సంబంధించి వివరాలను ఆమె వెల్లడించారు. [illegible]

Andhra Prabha Pg-8 (30-07-2016)

# పిల్లల సమస్యలపై స్పందించాలి

## యూనిసెఫ్ జ్యూరీ ఛైర్‌పర్సన్ రేచల్ చటర్జీ




**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** పిల్లల సమస్యలపై మీడియా స్పందించాలని యూనిసెఫ్ జ్యూరీ ఛైర్‌పర్సన్ రేచల్ చటర్జీ కోరారు. శుక్రవారం హోటల్ మేరిగోల్డ్‌లో యూనిసెఫ్ మీడియా అవార్డ్స్ -2016 ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీడియా చాలా శక్తివంతమైనదన్నారు. ప్రజలపై ప్రభావం చూపెడుతుందని చెప్పారు. పిల్లలకు ఉపయోగపడే కార్యక్రమాలు ప్రసారం చేయాలన్నారు. వారికి మేలు చేసే కథనాలు ప్రచురించాలని సూచించారు. నాణ్యమైన వార్తలు, కథనాలు ప్రచురించడం, ప్రసారం చేయడం వంటివి చేస్తే పిల్లలకు ఉపయోగపడతాయని చెప్పారు. వారి హక్కులను కాపాడడంలో మీడియా పాత్ర కీలకమైందని తెలిపారు. అవార్డుల కోసం కాకుండా నిబద్ధతతో చక్కటి కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. పి ల్లల కోసం మనసుపెట్టి పనిచేయాలని కోరారు. యూనిసెఫ్ ఈ ఏడాది నుంచి ప్రింట్, జాతీయ ఎలక్ట్రానిక్ చానళ్లకు అవార్డులు అందజేస్తోందని చెప్పారు. వీటిని జ్యూరి కమిటీ నిర్ణయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ రుతులియానో, రీజనల్ మేనేజర్ అనితమేదాసాని, చైల్డ్ ప్రొటెక్షన్ స్పెషలిస్ట్ సోనికుట్టి, ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ రెడ్డి ప్రకాష్, హెల్త్ కమిటీ నిపుణురాలు పీవీ శారదతో పాటు వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

Eenadu Pg-2 (30-07-2016)

# యునిసెఫ్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, న్యూస్‌టుడే: బాలలకు సంబంధించి ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, విద్య, రక్షణ, సామాజిక అభివృద్ధి అంశాల్లో యునిసెఫ్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అవార్డుల ఎంపిక జూరీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ తెలిపారు. పలు అంశాల్లో బాలలకు అందాల్సిన సౌకర్యాలు, హక్కులు నేటికీ పూర్తిస్థాయిలో అందకపోవడం విచారించదగ్గ అంశమన్నారు. 'యునిసెఫ్' మీడియా అవార్డ్స్-2016(ఆన్ చిల్డ్రన్ ఇష్యూస్-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)కు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానించేందుకు శుక్రవారమిక్కడ అమీర్‌పేటలోని మారీగోల్డ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..'యునిసెఫ్', సెంటర్ ఫర్ మీడియా(సీఎంఎస్)ల సంయుక్త నిర్వహణలో అవార్డుల ఎంపిక ఉంటుందని తెలిపారు. పత్రికలు, టీవీ ఛానెళ్లు సొంతంగా నామినేషన్లు పంపేందుకు ఆఖరు తేదీ 2016 నవంబరు ఎనిమిది అని వెల్లడించారు. ఈ ఏడాది ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు నూతనంగా ప్రింట్ మీడియాకూ దరఖాస్తు చేసుకొనే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఫీల్డ్ యునిసెఫ్ కార్యాలయం(ఏపీ, తెలంగాణ, కర్ణాటక) రూత్ లియానో, సీఎంఎస్ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ మేడసాని అనిత, యునిసెఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

Hindi Milap Pg-12 (30-07-2016)

# 'यूनीसेफ मीडिया अवाड्र्स-2016' की घोषणा, नॉमिनेशन 9 नवंबर तक

**हैदराबाद, 29 जुलाई-(श्रद्धा विजयलक्ष्मी)** जनसंचार माध्यमों द्वारा बाल मुद्दों को संवेदनशीलता तथा तथ्यपरकता से प्रस्तुत करने को प्रोत्साहन देने के लिये यूनेस्को मीडिया पुरस्कारों की आज घोषणा होटल मैरीगोल्ड में आयोजित कार्यक्रम में की गई।

'यूनीसेफ मीडिया अवाड्र्स-2016' हेतु अधिसूचना की घोषणा तेलंगाना, आंध्र-प्रदेश तथा कर्नाटक की चीफ फील्ड, यूनेस्को ऑफिस रूथ लेयनो ने की। यूनीसेफ द्वारा सेंटर फॉर मीडिया स्टडीज (सीएमएस) द्वारा आयोजित पुरस्कार विभिन्न श्रेणियों के अंतर्गत तेलुगु, हिन्दी, उर्दू तथा अंग्रेजी भाषाओं में प्रसारित कार्यक्रमों तथा प्रकाशित लेखों के लिये प्रदान किये जायेंगे। इस वर्ष से इन पुरस्कारों के लिये प्रिंट मीडिया भी आवेदन कर सकता है। 'यूनीसेफ मीडिया अवाड्र्स-2016' के लिये प्रिंट तथा इलेक्ट्रॉनिक मीडिया हेतु सेल्फ नॉमीनेशन की अंतिम तिथि आगामी 9 नवबंर है।

सेंटर फॉर मीडिया स्टडीज, हैदराबाद की रीजनल मैनेजर अनीता मेडसानी ने कहा कि इन पुरस्कारों का मुख्य उद्देश्य बच्चों से जुड़े विषयों पर कार्य हेतु मीडिया को प्रोत्साहन देना है। उन्होंने बताया कि प्रसारित कार्यक्रम या प्रकाशित लेख चाइल्ड हेल्थ, चाइल्ड न्यूट्रिशियन, चाइल्ड एजुकेशन तथा चाइल्ड प्रोटेक्शन थीम पर आधारित होने चाहिए। प्रिंट मीडिया के अंतर्गत 1 जनवरी से लेकर 9 नवंबर तक प्रकाशित लेख मान्य होंगे। वहीं इलेक्ट्रॉनिक मीडिया में 1 अगस्त से 8 नवबंर तक शाम 6.30 से रात्रि 10.30 तक प्रसारित होने वाले बाल-आधारित कार्यक्रमों की सीएमएस निगरानी करेगा।

अनीता मेडसानी ने बताया कि 'यूनीसेफ मीडिया अवाड्र्स-2016' के लिये निर्णायक मंडली का गठन किया गया है, जो विभिन्न मानकों के आधार पर विजेताओं का चयन करेंगे। पुरस्कार 10 दिसबंर को आयोजित होने वाले समारोह में प्रदान किये जाएंगे। इस संदर्भ में अधिक जानकारी www.cmsindia.org से प्राप्त की जा सकती है।

Namasthe Telangana pg-10 (30-07-2016)

# బాలలపై కథనాలకు యూనిసెఫ్ అవార్డులు

- టీవీ, పత్రికల్లో నాలుగు క్యాటగిరీల్లో.. ఐదు విభాగాల్లో..



శుక్రవారం బేగంపేటలో మీడియా అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న యూనిసెఫ్ చీఫ్ రుత్ లియానో, మాజీ ఐఏఎస్ రేచల్ ఛటర్జీ తదితరులు

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ: బాలల హక్కులు, అభివృద్ధికి దోహదపడే వార్తాకథనాలను ప్రసార మాధ్యమాలలో ప్రోత్సహించే కృషిలో భాగంగా ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి (యూనిసెఫ్) మీడియాకు అవార్డులను ప్రదానం చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా.. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి నవంబర్ 8 మధ్యకాలంలో టీవీలు, పత్రికల్లో ప్రచురితమయ్యే, ప్రసారమయ్యే వివిధ ప్రక్రియలకు అవార్డులు అందజేయనుంది. బాలల వార్తలు – యూనిసెఫ్ అవార్డులపై శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో యూనిసెఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ రుత్ లియానో ఆ వివరాలను ప్రకటించారు. రేపటి పౌరులైన నేటి బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, రక్షణ విషయంలో సమాజం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాలల సమస్యలను వార్తలు, కథనాలు, ఫీచర్స్, డాక్యుమెంట్స్ రూపంలో సమాజానికి తెలియజేస్తూ, వాటి పరిష్కారానికి దోహదపడే మీడియాను అభినందించేందుకు, ఆ కథనాలు రాసిన పాత్రికేయుల్ని ప్రోత్సహించేందుకు యునిసెఫ్ మీడియా అవార్డులను అందజేస్తున్నదని ఆమె చెప్పారు. మాజీ ఐఏఎస్ అధికారి రేచల్ ఛటర్జీ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో కూడిన జ్యూరీని ఆమె ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ ఏడాది పత్రికలకు కూడా అవార్డులు అందజేస్తామని, వివిధ విభాగాల్లో అవార్డులు గెలుచుకున్నవారికి ప్రశంసాపత్రం, జ్ఞాపికను బహూకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఎస్ రీజినల్ మేనేజర్ అనితా మేడసాని, సోనికుట్టి జార్జ్, జ్యూరీ సభ్యులు రెడ్డి ప్రకాశ్, డాక్టర్ పీవీ శారద, జీ వల్లీశ్వర్, సీ మృణాళిని, బంగారు ప్రసాద్, కేటీ లక్ష్మి పాల్గొన్నారు.

యూనిసెఫ్ మీడియా అవార్డుల క్యాటగిరీలు: 1. బాల్య వివాహాలు, 2. బాలలు – పౌష్టికాహారం, 3. బాలలు – విద్య, 4. బాలలు – రక్షణ. ఈ క్యాటగిరీల్లో టీవీలు, పత్రికలకు వేర్వేరుగా.. వార్త, ప్రత్యేక కథనం, ఫీచర్, డాక్యుమెంటరీ, జ్యూరీ స్పెషల్ అవార్డులుంటాయి. 2016 ఆగస్టు 1 నుంచి నవంబర్ 8 మధ్య కాలంలో ప్రచురితమైన, ప్రసారమైనవాటినే పరిశీలనకు పంపాల్సి ఉంటుంది. టీవీలకు సంబంధించి ప్రైమ్‌టైమ్ కథనాలనే నామినేట్ చేయాల్సి ఉంటుంది. పత్రికలు, టీవీలు వార్తలు, కథనాలు, ఫీచర్, డాక్యుమెటంరీలను సొంతంగా నామినేట్ చేయవచ్చు. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు వ్యక్తిగతంగా దరఖాస్తు పంపాలని నిర్వాహకులు సూచించారు.

Sakshi Pg-6 (30-07-2016)

# యునిసెఫ్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, న్యూస్‌టుడే: బాలలకు సంబంధించి ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, విద్య, రక్షణ, సామాజిక అభివృద్ధి అంశాల్లో యునిసెఫ్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అవార్డుల ఎంపిక జూరీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ తెలిపారు. పలు అంశాల్లో బాలలకు అందాల్సిన సౌకర్యాలు, హక్కులు నేటికీ పూర్తిస్థాయిలో అందకపోవడం విచారించదగ్గ అంశమన్నారు. 'యునిసెఫ్' మీడియా అవార్డ్సు-2016(ఆన్ చిల్డ్రన్ ఇష్యూస్-ఆంధ్రప్రదేశ్, తెలంగాణ)కు సంబంధించి దరఖాస్తులు ఆహ్వానించేందుకు శుక్రవారమిక్కడ అమీర్‌పేటలోని మారీగోల్డ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ..'యునిసెఫ్', సెంటర్ ఫర్ మీడియా(సీఎంఎస్)ల సంయుక్త నిర్వహణలో అవార్డుల ఎంపిక ఉంటుందని తెలిపారు. పత్రికలు, టీవీ ఛానెళ్లు సొంతంగా నామినేషన్లు పంపేందుకు ఆఖరు తేదీ 2016 నవంబరు ఎనిమిది అని వెల్లడించారు. ఈ ఏడాది ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు నూతనంగా ప్రింట్ మీడియాకూ దరఖాస్తు చేసుకొనే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఫీల్డ్ యునిసెఫ్ కార్యాలయం(ఏపీ, తెలంగాణ, కర్ణాటక) రూత్ లియానో, సీఎంఎస్ హైదరాబాద్ రీజనల్ మేనేజర్ మేడసాని అనిత, యునిసెఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

Sakshi Pg-13 (30-07-2016)

# బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

సాక్షి, సిటీబ్యూరో: బాలల హక్కులపై మీడియాలో ప్రసారమయ్యే అత్యుత్తమ కథనాలకు యూనిసెఫ్ అవార్డులను ప్రదానం చేయనుంది. అవార్డుల వివరాలను మేరీ గోల్డ్ హోటల్‌లో శుక్రవారం తెలియజేశారు. ఆగస్టు 1 నుంచి నవంబర్ 8 వరకు 100 రోజుల పాటు బాలల హక్కులు, బాలల సమస్యలపై ప్రసారమయ్యే ఉత్తమ కార్యక్రమాలకు ఈ అవార్డులను అందజేస్తున్నామని యూనిసెఫ్ ప్రతినిధి రూత్ లీయానో ప్రకటించారు. స్పెషల్ కేటగిరీలో చానెళ్ల యజమానులు నామినేషన్లు పంపవచ్చు. జనవరి 1, 2016 నుంచి నవంబర్ 8 వరకు ప్రసారం చేసిన బాలల కార్యక్రమాలను దీనికి పంపవచ్చునని సీఎంఎస్ రీజనల్ మేనేజర్ అనిత మేడపాటి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా ప్రింట్ మీడియాకు అవార్డులను ఇస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అవార్డ్స్ జ్యూరీ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ రేచల్ చటర్జీ, యూనిసెఫ్ ప్రతినిధి కుట్టి జార్జ్, ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ రెడ్డి ప్రకాష్, డాక్టర్ పి.వి.శారద, పాత్రికేయులు వల్లీశ్వర్ పాల్గొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాకు జ్యూరీగా డాక్టర్ సి.మృణాళిని, కె.బి.లక్ష్మి, బండారు శ్రీనివాసరావు వ్యవహరిస్తారు. ప్రింట్ మీడియాకు జి.వల్లీశ్వర్, నాగేష్ కుమార్, వరదాచారి వ్యవహరిస్తారు.

The Hans India Pg-3 (30-07-2016)

# UNICEF institutes print media awards

OUR BUREAU

The United Nations Children's Emergency Fund (UNICEF) conducted a symposium to announce the upcoming 'Media Awards 2016' at Green Park Hotel in Begumpet on Friday.

An interesting extension this year is that the 'Awards' have been opened for print media. Anita Medasani, Regional Manager, CMS Hyderabad moderated the programme and covered the modalities. She explained that for this year these awards are being extended to national channels present in the two States and scriptwriters from entertainment media.

Ruth Leaño, Chief Field UNICEF Office for Andhra Pradesh, Telangana and Karnataka announced the launch of the 'Awards' and covered four thematic areas, which will be considered for the same. This includes 'Child and Maternal Health', 'Child Nutrition', 'Child Education' and Child Protection'.




*Office members of UNICEF Telangana, Andhra Pradesh and Karnataka*

Eminent media professionals from Telugu News Channels and Newspapers participated in this symposium. The event was attended by Rachel Chatterjee who is the chairperson of the 2016 UNICEF Media awards along with other jury members viz. Bhandaru Srinivas Rao, retired Indian Information Officer; KB Lakshmi, senior journalist and a social activist and Dr C Mrunalini, retired professor from PS Telugu University.

Other important members from UNICEF Office for Andhra Pradesh, Telangana and Karnataka were Ruth Leano, Chief; Sonykutty George, Child Protection Specialist and Prosun Sen, Advocacy and Communication Specialist. Subject experts and other speakers were G Valliswar, Chief Editor Bhaarat Today; Reddy Prakash, Education Consultant and Dr PV Sarada, Health Communication Expert.

Rachel Chatterjee, Jury Chairperson for UNICEF Awards 2016 praised the media for the role they play in molding the society. In addition, she urged the media's active role in safeguarding and promoting the rights of the children.

## Participation criteria

Newspapers and national channels from the two States were invited to 'Self-Nominate' programmes telecasted starting from January 1, 2016 to November 8. In electronic media, programmes telecast by news channels between August 1 and November 8 this year in the prime-time band of 6.30 pm to 10.30 pm will be considered for the awards. The 'Awards' will be presented in December.

The Hindu Pg-2 (30-07-2016)



# UNICEF media awards launched

STAFF REPORTER

**HYDERABAD:** For the first time, the UNICEF media awards for 2016 would be given to stories which appeared in the print media too, apart from those aired on television. The awards were launched in four thematic areas — including child and maternal health, child nutrition, child education, and child protection — at a media symposium here on Friday.

Awardees among TV channels in Telangana and Andhra Pradesh would be chosen after scrutinising children-related programmes during primetime hours, which is between 6.30 p.m. and 10.30 p.m., from August 1 to November 8. TV channels can also self-nominate children-related programmes telecast any time during the day between January 1 and November 8, though programmes telecast during primetime would be given higher weightage.

Print media organisations and Independent or freelance journalists can submit their children-related stories, features, and articles published between January 1 and November 8 as self-nomination. The last date for submission is November 9.